1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 331 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 331 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 30 November 2025 PAGES : 8 PRICE : 3/-

## అమరావతి అంతులేని కథ.. చంద్రబాబుపై అంబటి రాంబాబు ఫైర్



**అమరావతి భూసేకరణపై మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు**
**చంద్రబాబు అధికారంలోకి రాగానే భూముల ధరలు తగ్గాయన్న అంబటి**
**రాజధాని పేరుతో చంద్రబాబు దోచుకుంటున్నారని ఆరోపణ**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 29)**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విస్తరణ కోసం ప్రభుత్వం మరోసారి భూసేకరణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. అమరావతి కథ ఒక అంతులేని కథలా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే -మిగతా 2లో

## రెండో విడత అమరావతి భూసేకరణ



**తొలివిడత భూముల్లో అభివృద్ధి చేయకుండా**
**రెండో విడత సేకరణ ఎందుకని ప్రశ్న**
**ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాదా అని తీవ్ర స్థాయిలో ఆరోపణలు**
**రాజధాని భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 29)**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని కోసం రెండో విడత భూసేకరణ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇది రియల్ ఎస్టేట్ మాఫియాను తలపిస్తోందని -మిగతా 2లో

## నేటి నుంచి ఎలాంటి గందరగోళం ఉండదు సిద్ధరామయ్య



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 29)**

కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ -మిగతా 2లో

# దేశ ప్రగతికి గీతాసారం మూలం

**విధానాల రూపకల్పనకు శ్రీకృష్ణుడి బోధనలే స్ఫూర్తి**
**ఉడుపి సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**
**శ్రీకృష్ణ మఠం సందర్శన**
**ప్రజల కోసం 9 తీర్మానాల ప్రకటన**
**భగవద్గీత శ్లోకాలను పఠిస్తున్న ప్రధాని మోదీ**



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 29)**

భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు చెప్పిన బోధనలు వ్యక్తి జీవన విధానానికే కాదు.. దేశ విధానాల రూపకల్పనకూ మార్గదర్శకాలు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కర్ణాటకలోని ఉడుపి శ్రీకృష్ణ మఠాన్ని శుక్రవారం ఆయన సందర్శించి, లక్ష కంఠ గీతా పారాయణంలో పాల్గొన్నారు. మఠంలో కనకన కిండి (కిటికీ) ద్వారా శ్రీకృష్ణ దర్శనం చేసుకున్న ఆయన ఆ కిటికీలకు స్వర్ణ కవచాలు, సువర్ణ తీర్థ మంటపాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక వేదికపై మాట్లాడారు. "దేశాభివృద్ధి, రక్షణ వ్యవస్థ, జాతి నిర్మాణం కోసం తయారు చేసే విధానాలకు గీతాసారం మార్గదర్శిగా ఉపయోగపడుతోంది. కలియుగంలో భగవంతుడి నామస్మరణతోనే ప్రాపంచిక జీవితం నుంచి విముక్తి లభిస్తుంది. ఎన్ని శతాబ్దాలు గడిచినా.. గీతలోని బోధనలు, శ్లోకాలు సమాజానికి శక్తిని ప్రసాదిస్తుంటాయి. ఈ వేదికపై లక్షల మందితో గీతా పారాయణం చేసిన నాకూ అలాంటి శక్తి లభించింది" అని ప్రధాని చెప్పారు. శ్రీకృష్ణదర్శనానికి ఉపకరించే కనకన కిండి (కిటికీ)కి చేసిన బంగారు తాపడాన్ని ఆవిష్కరిస్తున్న ప్రధానమంత్రి ఆధునిక భారత్ తలొగ్గదు..ధర్మో రక్షతి రక్షితః మంత్రంతో ఆధునిక భారత్.. జాతి రక్షణ కోసం ఎవరి ముందూ తలొగ్గదని ప్రధాని తేల్చి చెప్పారు. ఇటీవల ప్రకటించిన 'మిషన్ సుదర్శన చక్ర'కు కూడా శ్రీకృష్ణ బోధనలే స్ఫూర్తిగా నిలిచినట్లు తెలిపారు. సుదర్శన చక్ర వ్యవస్థ శత్రువులను నాశనం చేస్తుందని స్పష్టం చేశారు. భారత పౌరుల కోసం ఎంత దూరమైనా వెళ్తామన్న సందేశాన్ని 'ఆపరేషన్ సిందూర్' చాటి చెప్పిందన్నారు. శ్రీకృష్ణుడి శ్లోకాల స్ఫూర్తితో -మిగతా 2లో

## అప్పటికల్లా నక్సలిజం నుంచి పూర్తి విముక్తి: అమిత్ షా




**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 29)**

నక్సలిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హోంమంత్రి అమిత్ షాపునరుద్ఘాటించారు. తదుపరి జరగబోయే డీజీపీలు, ఐజీపీల సదస్సు నాటికి దేశం ఈ సమస్య నుంచి పూర్తిగా విముక్తి పొందుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. నక్సలిజం, ఈశాన్య రాష్ట్రాల సమస్యలు, జమ్మూకశ్మీర్ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందించడంలో మోదీ ప్రభుత్వం విజయం సాధించిందని అన్నారు. రాయ్‌పూర్‌లో శుక్రవారం జరిగిన డీజీపీ, ఐజీపీల వార్షిక -మిగతా 2లో

## రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్ల ఏర్పాటు: సీఎం చంద్రబాబు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 29)**

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో



ఇష్టాగోష్ఠి నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. "క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం.

ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయి. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ -మిగతా 2లో



## అమరావతి రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యత మాదే

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 29)**

'కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధాని పనులు జెట్ స్పీడ్‌తో జరుగుతున్నాయి. ఐదేళ్లపాటు నష్టపోయాం. ఇప్పుడు మనమంతా కలిసి ముందుకు వెళ్లాలి. ఇంత ప్రాజెక్టు కడుతున్నప్పుడు చిన్న చిన్న సమస్యలుంటాయి. అమరావతి రైతులకు ఏ సమస్యలున్నా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే శ్రావణ్, కేంద్రమంత్రి చంద్రశేఖర్, రాష్ట్రమంత్రి నారాయణ ఉన్నారు. రైతుల అన్ని సమస్యలను పరిష్కరించే బాధ్యత మేం తీసుకుంటున్నాం' అని ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ప్రకటించారు. బ్యాంకుల శంకుస్థాపన కార్యక్రమంలో శుక్రవారం ఆయన మాట్లాడారు.

'ప్రధాని శంకుస్థాపన చేసిన ఈ అమరావతిని విధ్వంసం చేయాలని కొందరు చూశారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలు చేసి ఒక్క ఇటుక కూడా వేయలేదు. కానీ ఒక వ్యక్తి నివసించేందుకు రూ.700 కోట్లు పెట్టి ప్యాలస్ కట్టుకున్నారు. ఆ కుట్రలన్నీ ఛేదించి, అమరావతిని పునఃనిర్మిస్తున్నాం' అని తెలిపారు. 'నాడు జై అమరావతి -మిగతా 2లో

## వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు: కేంద్ర మంత్రి పెమ్మసాని

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 29)**

రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం ముగిసింది. అమరావతి సీఆర్‌డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కేంద్ర మంత్రి



పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, సీఆర్‌డీఏ అధికారులు హాజరయ్యారు. జరీబు-మెట్ట భూములు, గ్రామ కంఠాలు, అసైన్డ్ లంక భూముల అంశంపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 38 వేల మందికి ఇంతకు ముందు హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే -మిగతా 2లో

## ఒకేచోట చేనేత, హస్తకళలు, జీసీసీ ఉత్పత్తుల అమ్మకాలు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 29)**

ఒకేచోట ఆప్కో, లేపాక్షి, గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉత్పత్తులు విక్రయించేలా వాణిజ్య



సముదాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ఆయాచోట్ల చేనేత, హస్తకళా రూపాలు, అరకు కాఫీతో కూడిన జీసీసీ ఉత్పత్తులు లభ్యమవుతాయని పేర్కొన్నారు. విజయవాడలో చేనేత, హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్ల, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా, కమిషనర్ రేఖారాణి తదితరులతో -మిగతా 2లో

# దేశ ప్రగతికి గీతాసారం మూలం

'సబ్ కా సాథ్ సబ్ కా వికాస్' 'పీఎం ఆవాస్ యోజన', 'నారీ శక్తివందన్ అధినియమ్' వంటి పథకాలు రూపొందించినట్లు ప్రధాని పేర్కొన్నారు. జల సంరక్షణ, తల్లి పేరిట మొక్కలు నాటడం, ప్రతి ఒక్కరూ ఓ పేద వ్యక్తి జీవితాన్ని మెరుగుపరచటం, స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, సేంద్రియ వ్యవసాయం, చిరు ధాన్యాల వాడకంతో ఆరోగ్య జీవనం, యోగ, పురాతన లిపి సంరక్షణ, వారసత్వ కట్టడాల సందర్శన వంటి తొమ్మిది తీర్మానాలను ఈ సందర్భంగా ప్రజల కోసం ప్రధాని ప్రకటించారు. కార్యక్రమంలో ఉడుపి మఠం పెద్దలు.. ప్రధాని మోదీని 'భారత భాగ్య విధాత' బిరుదుతో సత్కరించారు. పర్యాయ పుత్తిగె మఠాధిపతి సుగుణేంద్ర తీర్థ నేతృత్వంలో చేపట్టిన లక్ష కంఠ గీతా పారాయణం కార్యక్రమంలో గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, అష్టమఠాధిపతులు పాల్గొన్నారు.

## అమరావతి అంతులేని కథ..

## చంద్రబాబుపై అంబటి రాంబాబు ఫైర్

అమరావతిలో భూముల ధరలు పడిపోయాయని వ్యాఖ్యానించారు.

రాజధాని పేరుతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఇప్పటికే రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాల భూములు త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ భూములతో కలిపి మొత్తం 50 వేల ఎకరాలతో ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మిస్తానని గతంలో చంద్రబాబు ప్రగల్భాలు పలికారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ భూసేకరణకు ఎందుకు సిద్ధమవుతున్నారని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్ణయాల వల్ల అమరావతి రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంపై స్పష్టత ఇవ్వకుండా, పదేపదే భూసేకరణ అనడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

## రెండో విడత అమరావతి భూసేకరణ

ఆరోపించారు. "మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె కావాలా?" అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు.తొలి విడతలో సేకరించిన 54 వేల ఎకరాల్లో ప్రపంచ స్థాయి నగరం ఎక్కడ నిర్మించారని షర్మిల ప్రశ్నించారు. రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఒక్క కిలోమీటర్ నిర్మాణం కూడా జరగలేదని, ఐకానిక్ భవనాల ఊసే లేదని విమర్శించారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా మరో 16 వేల ఎకరాలు ఎందుకని నిలదీశారు. అదానీ, అంబానీలకు బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు.దేశంలోని అతిపెద్ద విమానాశ్రయాలు, అంతర్జాతీయ క్రీడా నగరాలతో పోలుస్తూ అమరావతికి వేల ఎకరాలు ఎందుకని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. ముంబై విమానాశ్రయానికి 1850 ఎకరాలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 2200 ఎకరాలు సరిపోయినప్పుడు, అమరావతికి 5 వేల ఎకరాలు అవసరమా అని అడిగారు. బీజింగ్, లండన్ ఒలింపిక్స్ స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల్లోనే ఉండగా, ఇక్కడ 2500 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు.రాజధాని భూములపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. రెండో విడత భూసేకరణను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం విభజన హామీలో భాగమని, అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రానికి వచ్చినప్పుడు నిధులు అడగకుండా శాలువాలు కప్పి సన్మానాలు చేయడం ఏంటని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.

**మొదటిపేజీ తరువాయి**

## నేటి నుంచి ఎలాంటి గందరగోళం ఉండదు సిద్ధరామయ్య

తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

**కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్**

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## అప్పటికల్లా నక్సలిజం నుంచి పూర్తి విముక్తి: అమిత్ షా

సదస్సులో ఆయన ప్రసంగించారు.దేశ భద్రత, అంతర్గత శాంతిని కాపాడటంలో పోలీస్ దళాల పాత్ర కీలకమని అమిత్ షా ఉద్ఘాటించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులు, నేరగాళ్లకు భారతదేశంలో ఎంతమాత్రం స్థానంలేదని హెచ్చరించారు.పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా పై నిషేధం తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఆ తర్వాత జరిగిన పరిణామాలను అమిత్ షా (%జుళీరిశి ఐనీబినీ%) ప్రస్తావించారు. పీఎఫ్ఐ నిషేధం తర్వాత దేశవ్యాప్తంగా అధికారుల సోదాలు, అరెస్టులు చేయడాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ చర్యలు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అద్భుతమైన సమన్వయాన్ని ప్రదర్శించాయని, ఇది దేశ భద్రతా చర్యలకు ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్ల ఏర్పాటు: సీఎం చంద్రబాబు

భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించా. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు: కేంద్ర మంత్రి పెమ్మసాని

లబ్ధి పొందారని మంత్రి పెమ్మసాని తెలిపారు. గ్రామాల్లో తిరిగి ఒక నెలలోగా పింఛన్లు, హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. 400 కేవీ, 200 కేవీ లైన్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. 400 కేవీ లైన్లు వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయన్నారు. " ప్లాట్లకు సంబంధించి వీధి పోటు సమస్యపై రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలా లేకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించాం. భూ సమీకరణకు రాని గ్రామాల్లో సేకరణ దిశగా ముందుకెళ్తున్నాం. కోర్టులో కేసులు వేసిన వారితో మంత్రి నారాయణ మాట్లాడారు. కొందరు రైతులు కేసులు వెనక్కి తీసుకున్నారు.

ప్లాట్ల కేటాయింపు విషయంలో కొందరికి సమస్యలు వచ్చాయి. కేసులు పరిష్కారమయ్యే వరకు రైతులు ఓపిక పట్టాలి. రైతుల హెల్త్ కార్డుల్లో మార్పులు, చేర్పులు అవకాశం కల్పిస్తాం. నెల రోజుల్లో హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించాం. వెంకటపాలెంలో హైటెన్షన్ లైన్ల భూ సేకరణ సమస్య ఉంది. పూలింగ్ కంటే ముందే తీసుకున్న భూమిని ఇప్పుడు పూలింగ్‌లో కలపాలని రైతులు కోరుతున్నారు. దీనిపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నాం. గ్రామ కంఠాలు, జరీబు భూముల సమస్యపై క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తాం. నిబంధనలు ఉల్లంఘించి గ్రామకంఠాలు పొందిన వారి నుంచి భూములు వెనక్కి తీసుకుంటాం. కలెక్టర్, ఉన్నతాధికారులు దీనిపై కార్యాచరణ రూపొందించారు. లంక భూములు, అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాంశ" అని పెమ్మసాని తెలిపారు.

రాజధానిలో రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. సమస్యలు తమ దృష్టికి రాగానే అధికారులకు ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. గ్రామకంఠాల్లో అన్యాయం జరిగినట్లు కొందరు చెబుతున్నారని.. ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ భూములపై అధ్యయనానికి రెవెన్యూ మంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసినట్లు చెప్పిన ఆయన.. తాను కూడా అందులో సభ్యుడిగా ఉన్నట్లు తెలిపారు. రాజధాని గ్రామాల్లో రోడ్ల కోసం ఇళ్లు, స్థలాలు తొలగిస్తే యజమానులకు సీఆర్‌డీఏ తరఫున టీడీఆర్ బాండ్లు జారీ చేస్తామన్నారు.

## ఒకేచోట చేనేత, హస్తకళలు, జీసీసీ ఉత్పత్తుల అమ్మకాలు

మంత్రి సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మంత్రి మాట్లాడుతూ.. తొలి విడతగా ఢిల్లీ, హైదరాబాద్, విజయవాడ, విశాఖ, తిరుపతిల్లో ఈ వాణిజ్య సముదాయాలు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. తిరుపతిలో వచ్చే నెల 20 నుంచి చేనేత, హస్తకళల ప్రదర్శన ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. వచ్చేనెల 8 నుంచి 14 వరకు లేపాక్షి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## అమరావతి రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యత మాదే

అన్నందుకు రైతులపై కేసులు పెట్టారు. 1,630 రోజులు అమరావతి ఉద్యమం నడిచింది. 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. 3,000 మందిపై కేసులు పెట్టారు. పోలీసులు మహిళలను బూటు కాళ్లతో తన్నారు. ఇలాంటివి అన్నీ తట్టుకుని నిలబడ్డాం. మళ్లీ మన ప్రజాప్రభుత్వం ఏర్పడింది. అమరావతి పునర్ని ర్మాణం జరుగుతోంది' అని లోకేశ్ అన్నారు. కేంద్రం అండదండలతోనే అన్ని పనులు చేసుకుంటున్నామని చెప్పారు.

## తొందరపాటు నిర్ణయాలతో యువత ప్రాణాలు కోల్పోతున్నారు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయమ్మ





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 29)**

కొన్ని దశాబ్దాలుగా మానవ సమాజంపైన పెను ప్రమాదం చూపిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలంటే యువత చైతన్యమై ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై ఈ వ్యాధి ఏ విధంగా మనుషులకి సోకుతుందనే విషయాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకుని మీరు ప్రజలకు ఈ వ్యాధి సోకకుండా చూడాలని, జీవితం ఎన్నో అద్భుతమైన రంగుల మయంగా ఉంటుందని, నేడు అటువంటి జీవితాన్ని చిన్న వయసులోనే ఈ వ్యాధి బారిన పడి యువత తన ప్రాణాలు కోల్పోతున్నారని , జీవితాన్ని ఆవేశంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకుని విచ్చలవిడి శృంగారంలో పాల్గొనడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని సురక్షితమైన లైంగిక అలవాటులను అలవర్చుకోవాలని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయమ్మ పేర్కొన్నారు. డిసెంబర్ 1 అంతర్జాతీయ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిషా శనివారం బాపట్లలోని అంబేద్కర్ మార్గం లో ముగ్గుల పోటీ వివిధ స్వచ్ఛంద సంస్థల మహిళా సిబ్బందితో బాపట్లలోని పిఎస్‌కె నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలతో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహిం చడం జరిగినది, డాక్టర్ కె విజయమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవలసిన అవసరం ఉందని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత వీడు నాడాలని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల క్రమం తప్పకుండా ఏ ఆర్ టిమందులు వాడుకునే విధంగా చూడాలని, హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన చట్టం 2017 పైన మరియు హెచ్ఐవి ఎయిడ్స్ జాతీయ టోల్ ఫ్రీ 1097 పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని హెచ్ఐవి ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మించడా నికి అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె లలిత రాజేశ్వరి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మౌనిక, బాపట్ల జిల్లా దిషా క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎం చైతన్య కుమార్, క్లస్టర్ ప్రీవియషన్ ఆఫీసర్ పి కిరణ్ కుమార్, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ మేదరమెట్ల ప్రాజెక్టు డైరెక్టర్ బి వి సాగర్, గ్రామ సిరి టిఐ ప్రోగ్రాం మేనేజర్ ఏ శ్రీనివాస్‌రెడ్డి, చీరాల మహిళా మండలి ప్రోగ్రామ్ మేనేజర్ కె వెంకట్రావు, పిఎస్‌కే నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, కళాశాల సిబ్బంది, జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ఔట్ ఈచ్ వర్కర్స్, పీఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులలో విజయ స్ఫూర్తి ఎక్కువగా ఉంటుంది

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

విభిన్న ప్రతిభావంతులలో విజయ స్ఫూర్తి ఎక్కువగా ఉంటుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని మునిసిపల్ హై స్కూల్ క్రీడా మైదానం నందు శనివారం జరిగిన విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలను ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి వై సీనయ్య అధ్యక్షత వహించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ విభజన ప్రతిభావంతులు మానసికంగా ఉండకూడదు అనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి ప్రత్యేక శిక్షణ తరగతులతో పాటు ఉల్లాసాన్ని అందించే క్రీడా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులలో చైతన్య స్ఫూర్తి నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏడి సువార్త, ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు, డీఈఓ కిరణ్ కుమార్, సర్వ శిక్ష ఏపీవో అనిల్ కుమార్, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, డి ఎస్ డి ఓ రాజరాజేశ్వరి, డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రై సైకిల్, షార్ట్ పుట్, క్యారమ్స్ వంటి పోటీలను ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించి వారిలో ఉత్సాహం నింపారు.









షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది



ప్రతి వరి గింజ, బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం ఒక చరిత్ర సృష్టిస్తున్నాం
రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు
ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసాం
రూ.2,300 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసాం
24 గంటలలోనే రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తున్నాం
బాపట్ల జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల
వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారుల అంచనాలు
3 లక్షల మెట్రిక్ టన్నులు
సంక్రాంతి, లేదా మార్చి వరకు కొనుగోలు చేస్తాం
ఖరీఫ్ సాగులో రైతు పండించిన ప్రతి బస్తాను
ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల
వ్యవహారాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 29)**

వరి పండించిన రైతులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు లేకుండా రైతులు నుండి వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం రేపల్లె నియోజకవర్గం,చెరుకుపల్లె మండలం, నడింపల్లి గ్రామం,రైతు సేవ కేంద్రం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యం పండించిన ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ ప్రతి బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల పడ్డ కష్టానికి తగిన గుర్తింపు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం వరి ధాన్యం కొనుగోలులో ఒక చరిత్ర సృష్టిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిందని,రూ.2300 కోట్లు రైతులకు బ్యాంక్ ఖాతాలకు జమచేయడం జరిగిందని తెలిపారు. 24 గంటల్లోనే రైతుల బ్యాంక్ ఖాతా డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు దళారులను నమ్మకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యం అమ్మకాలు చేసుకోవాలని, కొద్దిమంది నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, రైతులు అలాంటి వారి ఆటలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు, మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ వాతవరణంలో వచ్చిన మార్పులతో రైతుల ఆందోళనను గుర్తించి ముందే ధాన్యం సేకరిస్తున్నామన్నారు..ప్రభుత్వం చాలా వేగంగా స్పందించి చర్యలు తీసుకుంటున్న విషయం రైతులు కూడా అర్దం చేసుకోవాలన్నారు. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేసేలా వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 75 కిలోల బస్తాకు రూ.1792 లు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. వర్షాల నుంచి రైతులను ఆదుకునేందుకు టార్పాలిన్ పట్టాలు రైతు సేవ కేంద్రాల ద్వారా అందజేస్తున్నామని తెలిపారు.

దళారీల అబద్దాలు నమ్మి రైతులు తక్కువ రేటుకు ధాన్యం అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు రైతులు జాగ్రత్త ఉండాలన్నారు. రాజకీయంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న వారికి రైతులే సమాధానం చెప్పాలన్నారు. సివిల్ సప్లయిస్ శాఖ అధికారులు రైతుల కోసం ఎంతో చిత్తశుద్దితో పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కొంత మంది రైతులకు మంత్రి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా టార్పాల్స్ పట్టాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ యన్ రామలక్ష్మి, జిల్లా పౌర సరాఫరాలశాఖ డియం వి శ్రీలక్ష్మి, డిఎస్ఓ బాషా, ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, మండల తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, యంపిడిఓ మహబూబ్ సుభాని, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



# మాట ఇచ్చాం... నిలబెట్టుకున్నాం

కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపినందుకు కృతజ్ఞతలు
చంద్రబాబుకి జీవితాంతం రుణపడి ఉంటాం
సహకరించిన వారందరికీ ధన్యవాదాలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వం అడుగులు
ఇకనైనా గుణపాఠం నేర్చుకోవాలని వైసీపీ నేతలకు చురకలు
అంకమ్మతల్లి గుడి ఆచార వ్యవహారాలకు భంగం కలిగించడంలేదని వెల్లడి

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 29)**

కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు అనగా శనివారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత వైసిపి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా, కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతూ 2022 ఏప్రిల్ లో జీవో విడుదల చేసింది. రామాయపట్నం పోర్టు, దాని అనుబంధ పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వ సొమ్మును దోచుకుందామనే ఆలోచనతోనే గత వైసిపి ప్రభుత్వం, కందుకూరు ప్రజలకు అన్యాయం చేసింది. 50 కిలోమీటర్ల దూరంలోని ఒంగోలును వదిలేసి, 120 కిలోమీటర్ల దూరంలోని నెల్లూరుకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుందని ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రజలు జేఏసీగా ఏర్పడి 55 రోజులు రిలే నిరాహార దీక్షలు చేశారు. రోడ్డెక్కి రాస్తారోకోలు, ధర్నాలు, బందులు నిర్వహించారు. కనిపించిన ప్రతి నాయకుడికి, ప్రతి అధికారికి అర్జీలు ఇచ్చారు. ప్రజలు ఎంత పోరాటం చేసినా, దుర్మార్గుడైన జగన్ మనసు కరగలేదు. అతనికి భయపడి ఆ పార్టీ నాయకులు కనీసం దీక్షలవైపు తొంగి చూడలేదు. అయినప్పటికీ ప్రజలు మౌనంగా భరించారు. ప్రతి చిన్న పనికి నెల్లూరు వెళ్లలేక నానా ఇబ్బందులు పడ్డారు. ప్రజల్లో బాధ, కోపం 2024 ఎన్నికల్లో స్పష్టంగా

# రాష్ట్రంలో మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

రాష్ట్రంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం కొండేపి నియోజకవర్గం సింగరాయకొండ కాకతీయ కన్వెన్షన్ హాల్లో డిఆర్డిఏ వెలుగు ఆధ్వర్యంలో మెగా రుణమేళా, యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ప్రారంభించారని ఆయన చెప్పారు. మహిళలు ఆత్మవి శ్వాసంతో జీవించే విధంగా ముఖ్యమంత్రి అన్నిరకాల చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెంది యువతకుఉద్యోగ అవకాశాలు కల్పించా లని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో తల్లికి వందనం, మత్స్యకార భరోసా అమలు చేశామని ఆయన చెప్పారు. అర్హత గల ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాల అమలు చేస్తామని ఆయన చెప్పారు. కొండేపి నియోజకవర్గంలో 105 కోట్ల రూపాయలమేర డిఆర్డిఏ వెలుగు ద్వారా మహిళలకు రుణాలు అందించడం జరిగిందని ఆయన చెప్పారు. కొండేపి నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారు లందరి కూడా గృహాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. కొండేపి నియోజక వర్గంలో 45 కోట్ల రూపాయలతో ఆర్ ,బి రోడ్లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. త్వరలో పంచాయ తీరాజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. కొండేపి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. కొండపి నియోజక (తరువాయి 4లో...)

4







# వైకాపా హయాంలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యం

ప్రభుత్వ పథకాలకు జగన్ పేరు ఎందుకు పెట్టారు
జిల్లా ప్రధాత చంద్రన్న పేరు పెడితే విమర్శలెందుకు
ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 28)**

వైకాపా ప్రభుత్వ హయాంలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించడం పట్ల మార్కాపురం పురపాలక సంఘంలోని 20వ వార్డ్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా కాలంలో పశ్చిమ ప్రాంతానికి వరగబెట్టిందేమీ లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన వైకాపా పూర్తి చేయకుండానే అంకితం చేశామంటూ మోసం చేశారన్నారు. వైకాపా హయాంలో 29 ప్రభుత్వ పథకాలకు జగన్ పేరు పెట్టి అమలు చేశారని, అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంత వెనుకబాటును గుర్తించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రన్న పేరును మార్కాపురం జిల్లాకు పెడితే తప్పేంటని ప్రశ్నించారు. జీవించి ఉన్న జగన్ పేరు పెట్టినప్పుడు, చంద్రన్న పేరుకు అభ్యంతరం ఏంటని విమర్శించారు. మార్కాపురం జిల్లా ప్రకటనతో పశ్చిమ ప్రాంతంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు అన్నారు. టిడిపి తీసుకున్న నిర్ణయాన్ని ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారనారు. త్వరలోనే చంద్రన్న మార్కాపురం జిల్లాను అభివృద్ధి పదంలో నడుపుతామన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుంద అన్నారు. (తరువాయి 4లో...)

## కంభంలో అలరించిన ఫుడ్ ఫెస్టివల్





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 29)

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎంఈఓ అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో కూల్ డ్రింక్స్, జంక్ ఫుడ్స్ వినియోగం అధికమైతున్న నేపథ్యంలో, సహజమైన ఆహార పదార్థాల వినియోగాన్ని వివరిస్తూ ఫ్రూట్స్,కీరా,క్యారెట్, బీట్రూట్,మజ్జిగ,కొబ్బరినీళ్ళు తదితర నాచురల్ ఫుడ్స్ వినియోగంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకునేలా విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కలిగించినట్లు తెలిపారు. ఆహార నియమాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా నాచురల్ ఫుడ్స్ పై విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్య అవగాహన కలిగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, విజయవాహిని ఫౌండేషన్, టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ శ్యాంబాబు, వొకేషనల్ ట్రైనర్స్ అజయ్ కుమార్, పెంచల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంభంలో హోరాహోరీగా టీచర్స్ గేమ్స్



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 29)

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులలో ఉత్సాహం, శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా టీచర్స్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలములోని పలువురు ఉపాధ్యాయులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొని హోరాహోరీగా తలపడ్డారు. క్రికెట్ విభాగంలో పురుషులు, త్రో బాల్ పోటీల్లో మహిళలు పాల్గొని తమ తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ క్రీడాకారులు మాట్లాడుతూ రోజువారీ బోధన కార్యక్రమాల ఒత్తిడి నుండి ఆటవిడుపుగా ఏర్పాటుచేసిన క్రీడలతో ఆనందాన్ని,ఆహ్లాదాన్ని పొందుతున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన ఉపాధ్యాయులు డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ అబ్దుల్ సత్తార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని బి అమూల్య, శివనాగమోహిని, వెంకటలక్ష్మమ్మ, సుబ్బలక్ష్మి, సయ్యద్ షబ్బీర్, సయ్యద్ ఆదిల్, ఖాసింపీరా, వీరనారాయణ, సునీల్ కుమార్, వేణుగోపాలాచారి, పీడీలు సుబ్రమణ్యం, విజయ్ కుమార్, బషీర్, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి.. సురక్షితంగా ఉండండి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 29)

స్కూల్, కాలేజీల డ్రైవర్లకు తగిన సూచనలు, సలహాలు ఎస్ఐ వి వేమన ఇచ్చారు. పాఠశాలలు, కాలేజీల వద్ద వాహనదారులు వేగం తగ్గించాలని సూచించారు. వాహనదారుల వేగం కన్నా.. విద్యార్థుల ప్రాణం మిన్న అనే విషయాన్ని గ్రహించాలన్నారు. స్కూల్ బస్సుల్లో విద్యార్థులు ఎక్కే, దిగే సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లు రోడ్డు దాటుతున్న సమయంలో మొబైల్ చూస్తూ వాహనాలు నడపవద్దని సూచించారు. స్కూల్, కాలేజీ యాజమాన్యం పిల్లలు రోడ్డు దాటే సమయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ బి ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు స్కూల్, కాలేజీ యాజమాన్యం, బస్సు డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వి వేమన హెచ్చరించారు.

# రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది











## మాట ఇచ్చాం... నిలబెట్టుకున్నాం

కనిపించింది. ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా వెళితే, ఎలా ఉంటుందనేది వైసిపి నేతలకు బాగా చూపించి బుద్ధిచెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిణామాలే 11 సీట్లకు పరిమితమయ్యేలా చేశాయి. కానీ ప్రజల అభిప్రాయాలను తెలుగుదేశం పార్టీ గౌరవించింది. 2024 ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లినప్పుడు కందుకూరు విషయం గురించే మమ్మల్ని పదే పదే ప్రజలు అడిగేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో తప్పకుండా కలుపుతామని హామీ ఇచ్చాము.

ప్రజలు కూడా మమ్మల్ని నమ్మి ఓట్లు వేసి గెలిపించారు. ఎన్నికలయ్యాక కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాల్సిందేనని చంద్రబాబు తో సహా అనేకమంది నేతలకు ఎన్నోసార్లు విన్నవించాను. అంతకుముందు లోకేష్ పాదయాత్రకు వచ్చిన సందర్భంలోనూ, ఈ ఏడాది ఫిబ్రవరిలో చంద్రబాబు నాయుడు కందుకూరు వచ్చినప్పుడు కందుకూరు ప్రజల బలమైన డిమాండ్ ను వినిపించడం జరిగింది. దాని ఫలితంగానే ఇప్పుడు కందుకూరు ప్రజల కల నెరవేరింది. వచ్చే ఏడాది సంక్రాంతి లోపే గెజిట్ కూడా విడుదల కావచ్చు. మా ప్రాంత కోరికను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జీవితాంతం మా ప్రజల రుణపడి ఉంటారు. ఇంకా సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ గారు, క్యాబినెట్ సబ్ కమిటీ మెంబర్లు, మంత్రులు వంగలపూడి అనిత , బీసీ జనార్దన్ రెడ్డి స్వామి , అనగాని సత్యప్రసాద్ , ఇంకా మిగిలిన నేతలు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, సోమవారం అంటే డిసెంబర్ ఒకటవ తేదీ మధ్యాహ్నం నుంచి కందుకూరులో భారీ ర్యాలీ నిర్వహించబోతున్నాం. అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఇందులో భాగస్వామ్యం అవుతాయి. కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసేందుకే ప్రజల తరపున ఈ ర్యాలీ జరుగుతుంది. ఇక కందుకూరులో శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అభివృద్ధి విషయంలో ప్రచారం జరుగుతున్నవి అన్నీ అవాస్తవాలే. ఆలయ ఆచారాలకు, ఆచారవంతుల సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలిగించడం లేదు. ఆలయానికి ఆదాయం పెంచాలన్న ఆలోచనతోనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నాం.

త్వరలో ఆచారవంతులు, పట్టణ పెద్దలతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి, ఆలయ అభివృద్ధికి ఏమి చేయాలో, ఎలా చేయాలో నిర్ణయాలు తీసుకుంటాం. 1800 ఎకరాల గర్భ కండ్రిక భూముల సమస్యను పరిష్కరించడం, దాదాపు 30 కోట్లతో కందుకూరు మండలానికి తాగునీరు అందించే పథకం, పట్టణంలో నాలుగో తరగతి ఉద్యోగుల స్థలాల సమస్యకు పరిష్కారం, ఇంకా రోడ్ల వెడల్పు తదితర అభివృద్ధి పనులతో ప్రజలకు మంచి చేసే పనిలో తాము బిజీగా ఉన్నామని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, బెజవాడ ప్రసాద్, షేక్ సలాం, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, కల్లూరు శైలజ, కూరపాటి మాధవి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా హయాంలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యం

ఓట్లు దండుకొని వైకాపా ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వివక్షత చూపిందని, ఎన్నికలు ఇచ్చిన వాగ్దాన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాను ప్రకటించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా చంద్రబాబు నిలిచిపోయారన్నారు. దోచుకోవడం, దాచుకోవడం మినహా రాష్ట్ర అభివృద్ధి కోసం వైకాపా చేసింది శూన్యమన్నారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తిచేసి పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. చెప్పిన




మాటకు కట్టుబడి నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. తన హయాంలో జిల్లా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజా మద్దతుతో పశ్చిమ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తానని, పేద ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తానని స్పష్టం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి వార్డు ప్రజలు పూలమాలవేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నాయకులు పివి కృష్ణారావు, తెలుగుదేశం నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి




వర్గంలో త్రాగునీరు, సాగునీటి సమస్యలు పరిష్క రించడానికి పాలేరుకు వెలుగొండ ప్రాజెక్ట్ కాలువ అనుసంధానం చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. కొండేపి నియోజక వర్గానికి తాగునీరు, సాగునీరు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ నుమంత్రి కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడు తూదేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల వద్ద 10వేల కోట్ల రూపాయలు పొదుపు నగదు ఉన్నాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు వచ్చినా కూడా పొదుపు సంఘాల మహిళలు ధైర్యంగా ఉండవ చ్చునని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి ఇంటికి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలని సంకల్పంతో పని చేస్తున్నారని ఆయన చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రతి ఒక్కరు కూడా వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆయన కోరారు. మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనిఈ సందర్భంగాచెప్పారు. స్వయం సహాయక మహిళలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు పొందాలని తద్వారాతమ ఖర్చులను తగ్గించు కొని పొదుపు చేసుకోవచ్చునని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య పరీక్షలు, మందులున్ని ఉచితంగా ఇస్తున్నార నిఈఅవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరు, సింగరాయకొండ, పొన్నలూరు మండలా లకు చెందిన స్వయం సహాయక మహిళలకు 80.35 కోట్ల రూపాయల మెగా చెక్కు ను మంత్రి అందజేశారు. టంగుటూరు, సింగరాయకొండ మండలాలకు సంబంధించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు 25 కోట్ల రూపాయల మేర యూనిట్ల శాంక్షన్ లెటర్స్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మారి టైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నుకసాని బాలాజీ, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ, ఒంగోలు రెవిన్యూ డివిజన్ అధికారి లక్ష్మీప్రసన్న, తాసిల్దార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.








# రైతులను కోటీశ్వరులను చేయడం మా లక్ష్యం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి











(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 29)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తర్లుపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయ విధానాల్లో పెరటితోటల పెంపకంపై సంబంధిత అధికారులతో ముందుగా ప్రసంగించడం ముందుగా జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల దివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండా మోకాలడ్డుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించడంలో వివక్షత చూపించారన్నారు. అప్పట్లో తాము ప్రతిపక్షంలో ఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లా సాధన కోసం సుమారు 63 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆ సమయాలలో పోలీసులతో తమను దీక్షలు చేయకుండా లాఠీలను ఉపయోగించి తమ పై అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్‌లలో బంధించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగ పడటం లేదని గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పరిపాలనా విధానాన్ని చూసి వైసీపీ వాళ్లు జీర్ణించుకోలేక కోటి సంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీల పై గ్రామ గ్రామాన తప్పెట్లతో మేళతాళాలతో ఊరేగుతున్నారన్నారు. అలాంటి వారికి మీరే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వం పై మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితో పాటు, మన ఆరోగ్యాలు కూడా చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటుమన ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. సీజనల్‌గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలిగే విధంగా ప్రభుత్వం కలిగిస్తుందన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటల పై వారి సలహాల ప్రకారం ఎరువులను ఉపయోగించి లాభసాటిగా మారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమే అన్ని విధాల నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నిరందిస్తారన్నారు. ప్రతి రైతు డిమాండ్‌తో కూడిన పంటలను సాగు చేసుకోవాలన్నారు. వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిటెక్లాంటి పరిస్థితి కల్పించిందన్నారు. రైతులు బాగుపడాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ వంటి విధానాలను అలవర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలతో 38 ఫుడ్ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పరిశ్రమలను 175 నియోజకవర్గాలలో ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుంది అన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను సంబంధిత అధికారులతో నమోదు చేయించుకుని కరువు కాటకాలు సంబంధించినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి పసలు బీమా లాంటి పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా నిలుదొక్కుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో, సూపర్ హిట్ అయిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లి ఏ ప్రభుత్వం మంచిదో మీరే బేరోజు చేసుకోవాలన్నారు. ప్రజా తీర్పుకు మించిన తీర్పు మరొకటి లేదన్నారు. అనంతరం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయినా మార్కాపురం జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి గ్రామ మహిళలు, టిడిపి నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. మండలంలోని తర్లపాడు గ్రామంలోని శివాలయం ఎదుట, చెన్నారెడ్డిపల్లి గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని గ్రామస్థులు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆ డ్రైనేజీలు బాగు చేయాలని అప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# పశ్చిమ ప్రకాశం ప్రజల కల నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 29)

మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల కల నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు శనివారం పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వీధిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి ఏఎంసి డైరెక్టర్ సోమిశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, దర్నాసి పెద్దన్న, మేడా చిన్న సుబ్బ, భూమా రాధిక, టీడీపీ కార్యకర్తలు, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ అత్యంత వేగంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 29)

ధాన్యం సేకరణ ప్రక్రియ అత్యంత వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఆన్ లైన్ నమోదుపై ఆరా తీశారు. రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు, పరిష్కారాలపై సమీక్షించారు. టోల్ ఫ్రీ నెంబర్, కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ పనితీరుపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సిబ్బంది మరింత అప్రమత్తతతో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. రైతులకు అవసరమైన గోనె సంచులు అందించే బాధ్యత పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పై ఉందన్నారు. రైస్ మిల్లర్ల యజమానుల బ్యాంకుల పూచీకతను పౌరసరఫరాల శాఖ అధికారి చూసుకోవాలన్నారు. భారీ వర్షాలు ఉన్నందున ధాన్యం పంట కోయవద్దని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఒకవేళ ఇప్పటికే పంట కోత జరిగితే తక్షణమే రైతు సేవ కేంద్రాలలో ధాన్యం సేకరణ చేయాలన్నారు. ఆయన వెంట డీఎస్ఓ జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# కుందేరు వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, చీరాల, నవంబర్ 29)

నీటి ప్రవాహ తగ్గిన తర్వాత కుందేరు వాగు డ్రైనేజీ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాత్రి చీరాల - బాపట్ల మధ్య లో ఉన్న కుందేరు వాగును చీరాల ఆర్డీఓతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కుందేరు వాగులలో నీటి ప్రవాహం తగ్గిన తర్వాత డ్రేనేజి నిర్మాణాల చేపట్టాలని మురుగునీటి (జలవనరుల)శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల ఎక్కువ నీరు రావడంతో నీరు సంక్రాంగా వెళ్ళాక పోవడంతో గట్టు తెగిపోవడం వల్ల నీరు పొలాలలోకి వెళ్లడంతో రైతులు నష్టపోవడం జరుగుతుందని తెలిపారు. నీటి ప్రవాహం తగ్గిన వెంటనే డ్రైన్ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట చీరాల ఆర్డీఓ, చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దార్ గోపి కృష్ణ, జలవనరుల శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఓట్ల దొంగ మోడీని గద్దింపుతాం!

## పేద ప్రజల పై మోయ లేని భారం మోపుతున్న కూటమి ప్రభుత్వం

## ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావేద్





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 29)

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై శనివారం ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా అధ్యక్షతన జరిగిన మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయిసమావేశానికి ఏఐసీసీ ముఖ్య కార్యదర్శి, ప్రకాశం జిల్లా సంస్థాగత ఎన్నికల పరిశీలకులు నదీమ్ జావేద్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నదీమ్ జావేద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సోనియాగాంధీ ఆశీస్సులతో రాహుల్ గాంధీ నేతృత్వంలో భారతదేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుని పచ్చగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మతం చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. దేశ మొత్తంలోని ప్రతి రాష్ట్రంలో సంఘటన సృజన అభియాన్ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ కొత్త జిల్లాల అధ్యక్షులు నియామకం చేపట్టిందని, ఈ కార్యక్రమంలో భాగంగా క్రింది స్థాయి కార్యకర్తల నుండి అభిప్రాయాలు సేకరించి బలమైన నాయకత్వాన్ని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకొనే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఆశావహులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సమన్వయ కర్తలు జాన్ బాబు, రాణి మేకల సతీష్ పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనా, పొదిలి, మార్కాపురం, కొనకనమెట్ల, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షులు కొట్టు వరప్రసాద్ బాబు, కే రమేష్, ఇమ్మానుయేల్, మార్కాపురం, పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా జిల్లాని, షేక్ ఇమ్రాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి షేక్ సుభాని, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు వేణు, మధు, మైనార్టీ నాయకులు ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు అల్తాఫ్, ఖాదర్, అబ్దుల్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

### నదీమ్ జావిద్‌ఎందుకు అఖండ స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

మార్కాపురం పట్టణంలోని కంభం బస్టాండ్‌లో ఎఐసిసి పరిశీలకులు నదీమ్ జాబేతుకు కాంగ్రెస్ శ్రేణులు ఎదురెళ్లి బాణసంచా కాల్చి పూలదండలేసి పూలు జల్లుతూ సభా ప్రాంగణం వరకు పాదయాత్రగా తీసుకొచ్చారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జెండాలు ఫ్లెక్సీలతో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించింది.

## మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతికి భారీ ఏర్పాట్లు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)

ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ మాగుంట సుబ్బారామరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా పీవీఆర్ గ్రౌండ్స్‌లో కార్యక్రమ ఏర్పాట్లను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆదేశాలతో మాగుంట అభిమానులు శనివారం స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగారెడ్డి లక్ష్మి నారాయణరెడ్డి, బెజవాడ సురేష్‌రెడ్డి, అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్ , బెల్లం సత్య, కుప్ప రంగసాయి, ఆత్మకూరి బ్రహ్మయ్య, పాలపర్తి శీనారెడ్డి, అయినాబత్తిన కృష్ణారావు, ప్రసాద్, రామకృష్ణ, నరేంద్ర, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాగుంట సుబ్బరామిరెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, గొప్ప నాయకుడని అన్నారు.

## దిత్వాహ్ తుఫాను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 29)

దిత్వాహ్ తుపాను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. దిత్వాహ్ తుఫాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని కలెక్టర్ చెప్పారు. బోట్లను సముద్రంలోకి అనుమతించేది లేదన్నారు. ఆ మేరకు మత్స్యశాఖ అధికారులు, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తాకుతూ తుపాను వెళ్తుందన్నారు. బాపట్ల జిల్లా వరకు తుపాను తాకిడి ఉండవచ్చన్నారు. బాపట్ల జిల్లాకు భారీ వర్ష సూచన ఉందన్నారు. తుపాను తీరం దాటే వరకు ఆయా శాఖల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వారికి కేటాయించిన విధులు బాధ్యతతో చేపట్టాలన్నారు. వర్షం అధికమైతే పంట కాల్వలు గండు పడే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతాలలో ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవా లన్నారు. ముఖ్యంగా పంట కాల్వలపై ఉన్న కల్వర్టుల వద్ద పూడికతీత పనులు చేపట్టాలని, గుర్రపుడెక్కలను తొలగించాలన్నారు. ఇప్పటికే చెరువులు, కాల్వ కట్టలు తెగిన ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చాలన్నారు. భారీ వర్షాలకు విద్యుత్ తీగలు, స్తంభాలు దెబ్బతింటే తక్షణమే సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. తాగునీరు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి పథకాల వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థుల సంరక్షణను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన నివేదిక ఇవ్వాలన్నారు. అధికారులు ఫోన్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆయా శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరును ప్రకాశం జిల్లాలో చేర్చడం పై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 29)

కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ , జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ని శనివారం వేరువేరుగా కలిసి ఘనంగా సత్కరించారు. నెల్లూరు జిల్లాలో చేర్చబడ్డ కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేందుకు ఎమ్మెల్యే చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు ప్రశంసించారు. గత ప్రభుత్వంలో కందుకూరు ప్రజల అభీష్టానికి విరుద్ధంగా నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో చేర్చిన విషయాన్ని ప్రజలు మరువలేరని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. అప్పట్లో 55 రోజులపాటు వివిధ ఆందోళనలు జరిగినప్పటికీ, వారి మనోభావాలను ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. అయితే, గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతగా ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు జేఏసీ సభ్యులు గుర్తుచేశారు. అలాగే 'యువగళం' పాదయాత్రలో శ్రీ నారా లోకేష్ ని కలిసిన ఇంటూరి ప్రజల తరఫున సమస్యను వివరించి తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చే హామీ తెచ్చిన విషయాన్ని నాయకులు ప్రశంసించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ ప్రజల అభీష్టం మేరకు కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కందుకూరు ప్రజల సమస్యను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పట్టుదలతో కృషి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ విజయంలో ప్రధాన పాత్రధారి అని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ సలాం, మురారిశెట్టి వెంకటసుధీర్, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకట సుధాకర్, కాకుమాని ప్రవీణ్, మంచిరాజు మురళి, నందనవనం రాము, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, మేడ మల్లికార్జున, షేక్ రూబీ, గుమ్మ శివ, రావూరి రామకోటయ్య, పట్టణంలోని అన్ని వార్డు అధ్యక్షులు, ప్రజలు, జేఏసీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# గంజాయి విక్రయాలను అడ్డుకుంటే హత్య చేయడం దుర్మార్గం

### పెంచలయ్య ను హత్య చేసిన ఆగంతకులను కఠినంగా శిక్షించాలి

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 29)

యువత గంజాయి, డ్రగ్‌కు బానిసలు కావద్దని, చెడు వ్యాసానాలకు గురై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని తన ఆటపాటలతో యువతను చైతన్యం చేస్తున్న డివైఎఫ్ఐ నెల్లూరు నగర నాయకులు పెంచలయ్యను హత్య చేసి కిరాతకంగా చంపిన కిరాయి గుండాలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద గల భగత్ సింగ్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, సిఐటియు జిల్లా కార్యదర్శి కె నాగేంద్రబాబులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని డివైఎఫ్ఐ నగర నాయకులు ప్రజానాట్యమండలి రూరల్ కార్యదర్శి కె పెంచలయ్య ను కిరాయి గుండాలు, గంజాయి విక్రయ ముఠా సభ్యులు దారుణంగా హత్యకు చేయడం అమానుషమని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో గంజాయి విక్రయాలను అడ్డుకుంటామని డ్రగ్స్ అంతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పత్రికలకు ప్రకటనలు విడుదల చేస్తున్నారే తప్ప ఆ దిశగా పోలీస్ శాఖ పనిచేస్తున్న దాఖలాలు కనిపించడం లేదన్నారు. ప్రతినిత్యం ఏదో ఒకచోట గంజాయి, డ్రగ్స్ సేవించి యువత రోడ్లపై తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూన్నట్లు సోషల్ మీడియాలో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయని, ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం స్పందించి జిల్లాలో గంజాయి డ్రగ్స్ విక్రయాలను అడ్డుకునేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గంజాయి అమ్ముతున్న ముఠా నాయకులను తక్షణమే అరెస్టు చేసి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పెంచలయ్య హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కె ఆదిల్, రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్‌రెడ్డి, బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు యువరాజు, నాగేంద్ర, సహాయ కార్యదర్శులు సుధాకర్, భాష, దళిత నాయకులు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 29)




మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి. సుజాత అధ్యక్షతన అర్థ శాస్త్ర విభాగం , ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో పోలీసు డిపార్ట్మెంట్ వారి సహకారంతో ట్రాఫిక్ నిబంధనలు , రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పోలీస్ శాఖ వారు తెలియజేసే జాగ్రత్తలు తీసుకుంటూ మన కళాశాల విద్యార్థులు ఇతరులకు ఆదర్శవంతంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉలవపాడు ఎస్సై కె. అంకమ్మ గారు మాట్లాడుతూ అతివేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనలు సరిగా పాటించకపోవడం వల్ల ఇటీవల కాలంలో మన పరిసర ప్రాంతాల్లో జరిగిన వివిధ రోడ్డు ప్రమాదాల గురించి వివరించి విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇతరులు కూడా హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని, మద్యపానం, గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదని, విద్యార్థులు ఈ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అతివేగం అనర్ధదాయకమని క్షణికావేశం నిండు జీవితాలను హరించి వేస్తుందని అందువల్ల ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సుఖవంతమైన ప్రయాణం సాగించాలని కోరారు. విద్యార్థులు ఉన్నతమైన జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని, దాని కొరకు నిరంతరం శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. అనంతరం అంతర్జాలంలో ఉన్న కొన్ని రోడ్డు ప్రమాద సంఘటనను విద్యార్థులకు చూపించి ఇలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# దిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

'దిత్వా' తుఫాను ప్రభావంతో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసు శాఖ హెచ్చరించింది. ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలుల దృష్ట్యా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. సముద్ర తీర ప్రాంతాలైన కొత్తపట్నం, మడనూరు, ఈతముక్కల, పాకల, ఊళ్ళపాలెం మరియు కనపర్తి బీచ్‌లలో తుఫాను కారణంగా సముద్ర అలలు తీవ్రంగా ఉన్నందున బీచ్ ప్రాంతాలకు వెళ్లవద్దని, సముద్రంలోకి దిగరాదని సూచించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు. భారీ వర్షాలు కురిచే నేపథ్యంలో కాలువలు, చెరువులు, చప్టాలలో నీరు ప్రవహిస్తున్న ప్రదేశాలను ఎవ్వరూ దాటరాదని, పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాలు, విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలి. రోడ్లపైకి వర్షపు నీరు చేరే అవకాశం ఉన్నందున సుదూర ప్రయాణాలను పూర్తిగా వాయిదా వేసుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినట్లు లేదా స్తంభాలు కూలినట్లు గమనిస్తే, వాటిని తాకకుండా వెంటనే విద్యుత్ శాఖ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే, వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు కాల్ చేయాలని తెలిపారు.

# రోడ్ల పై మోకాటి లోతు మురుగు నీరు

## నిల్వను చూసి ఆగ్రహించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 29)**

మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద, నీలకంఠేశ్వరాలయం ముంగిటిలో గ్రామంలోని మురికి నీరంతా అక్కడికి చేరి మోకాటి లోతు మురికి నీరుతో చెరువుల తాండవిస్తున్న మురికి నీరును చూసి మార్కాపురం ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి సంబంధిత అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి రైతన్న మీకోసం కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యంలో తర్లుపాడు గ్రామ నడిబొడ్డున ఉన్న శివాలయం ముంగిట్లో మురికి నీరు దర్శనమిచ్చింది. దీంతో మనసు చలించిన ఎమ్మెల్యే కందుల ఆలయం చుట్టూ దుర్గంధాన్ని వెదజల్లుతున్న మురికి నీటిని, చెత్తా చెదారంను పరిశీలించి సంబంధిత అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల పై మురికినీరు ఉండడంతో ప్రయాణికులకు, వాహనదారులకు, దేవుని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులకు నిత్యం నరకప్రాయంగా ఉంటుందని అక్కడి స్థానికులు ఎమ్మెల్యేతో ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాకను గమనించిన స్థానిక మహిళలు, పురుషులు అక్కడ వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనతో మొర పెట్టుకున్నారు. గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామానికి సంబంధించిన అధికారులకు ఇలాంటి దృశ్యాలు కనిపించవా అని వారి పై ఆగ్రహించారు. ఈ సీజన్లో ఎక్కువ మంది అయ్యప్పస్వామి మాలలు వేసుకుని ఆలయంలో రాత్రింబవళ్లు ఉంటూ పూజలు నిర్వహించుకునేందుకు వస్తారని, వారితో పాటు భక్తులకు, వాహనచోదకులకు, బాటసారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే జెసిబితో మురికి నీరు పోయే మార్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అలా చేయని యెడల చెరువులా తలపిస్తున్న మురికి గుంటలో పందులు స్వైర విహారం చేస్తుంటాయని, దీంతో దోమలకు నిలయం అవుతాయన్నారు. దీని వలన పరిసర ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు వివిధ రకాల రోగాల బారిన పడే అవకాశం మెండుగా ఉంటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే తరహాలో చెన్నారెడ్డి పల్లి గ్రామంలో కూడా గ్రామ ముంగిట్లో ఉన్న త్రాగునీరు ట్యాంకు నుండి వృధాగా ప్రవహించే నీరు ఎటు పోయే మార్గం లేక రోడ్డు పైనే మురికి నీరు నిల్వ ఉండడంతో గ్రామ ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడమే కాక ద్విచక్రవాహనదారులు పై స్లిపై పడిపోయి, చేతులు, కాళ్లు విరిగిన సందర్భాలు అధికంగా ఉంటాయని ఆయన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ రెండు గ్రామాల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలను చేస్తున్న సమయంలో పోలీస్ సిబ్బందిని వెంటబెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలన్నారు. ఎవరైనా అభివృద్ధి నిరోధకులు ఆటంకపరచాలని ప్రయత్నిస్తే అలాంటి వారిని ఉపేక్షించకుండా వెంటనే పోలీస్ అధికారులు వారి పై చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు మొద్దనిద్రను వీడి వెంటనే ప్రజల సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత ప్రజలు ఆయనతో మాట్లాడుతూ ఇక్కడ మేము నివాసం ఉండలేకపోతున్నామని, పిల్లల ఆరోగ్యాలు దెబ్బతింటాయని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే వద్ద కొందరు మహిళలు మొర పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ బ్రహ్మనాయుడు, పోలీస్ సిబ్బంది, స్థానిక వాసులు పాల్గొన్నారు.





# మార్కాపురం జిల్లాను కాటమరాజు మార్కాపురం జిల్లాగా ప్రకటించాలి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

మార్కాపురం జిల్లాను కాటమరాజు మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదవ్ ప్రొటెక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులోని రామ్ నగర్ వద్ద గలా కాటమరాజు విగ్రహం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అనేకమంది మహనీయుల పేర్లను జిల్లాలకు నామకరణం చేశారని, అదేవిధంగా పశ్చిమ ప్రాంతంలో ప్రజలు దైవంగా కొలిచే కాటమరాజు పేరును మార్కాపురం జిల్లాకు పెట్టడం సరైన నిర్ణయం అని తెలిపారు. జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి కాటమరాజు మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలి అన్నారు. వెనుకబడిన పచ్చిమ ప్రాంతానికి చెందిన ఈ జిల్లాను ప్రత్యేకంగా భావించి అధిక నిధులు కేటాయించి జిల్లాను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంకా చిరంజీవి, చల్ల హరి, యాదవ ప్రొటెక్షన్ ఫౌండేషన్ అధ్యక్షులు మల్లెబోయిన రాజు యాదవ్, కటారి సుధాకర్ యాదవ్, సెక్రటరీ కొఠారి సాయిరాం యాదవ్, ప్రధాన కార్యదర్శి కిలారి శ్రీనివాస్ యాదవ్, ట్రెజర్ జజుల బాలాజీ, రావులపల్లి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# కొళాయి పన్నుల వసూళ్ల పై సమీక్ష





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

నగరపాలక సంస్థ వారందరు వార్డ్ అమెనిటీఎస్ సెక్రటరీలు, ఫిట్టర్ లు, టాప్ ఇన్స్పెక్టర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ ఆఫీసర్,అసిస్టెంట్ ఇంజినీర్లు మొదలగు వారితో కొళాయి పన్నుల వసూలు, అక్రమ కొళాయిల క్రమబద్ధీకరణ, మొదలగు విషయములపై సమీక్ష కమిషనర్ కే వెంకటేశ్వరరావు ఛాంబర్ నందు సమావేశం నిర్వహించారు. తగిన ఆదేశములు జారీ చేయుచు, పట్టణం నందు నీటి కొళాయిల పన్ను బకాయిలు హెచ్చు మొత్తంలో కలిగి ఉన్నందున, సదరు పన్ను వసూళ్లను డిసెంబర్ 31, 2025 నాటికి 100 శాతం వసూలు చేయుటకు గాను తగు చర్యలు తీసుకొనవలిసినదిగా గాను, బకాయి మొత్తము ఎక్కువగా కలిగిన కొళాయి కనెక్షన్లను తొలగించవలసినదిగా ఆదేశాలు జారీ చేసారు. ముఖ్యంగా అమృత్ పథకం కింద మంజూరు కాబడిన నీటి కొళాయి కనెక్షన్లకు సంబంధించి చెల్లించవలసిన డొనేషన్ మరియు ఇతర చార్జీల మొత్తమును ఆయా గృహ యజమానులకు తగు నోటీసులు జారీ చేయుచు వారి నుండి సదరు మొత్తంను వసూలు చేయవలసిందిగా సూచించారు. నగరంలో అనేక అక్రమ కొళాయి లు కలిగిఉన్నట్లుగా అవగతం అగుచున్నందున సదరు కొళాయిలను వెంటనే గుర్తించి వారి నుండి నిర్ణీత మొత్తములను వసూలు చేయుచు వాటిని క్రమబద్ధీకరించుటకు తగు చర్యలు తీసుకోవలసినిదిగా అందరు సిబ్బందిని కమిషనర్ వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఈ సమావేశంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్‌తో పాటు, అసిస్టెంట్ కమీషనర్ రాంభూపాల్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్లు, అన్ని సచివాలయముల ఆమెనీటిఎస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధితో అకాల మరణం చెందిన ప్రతి ఒక్కరికి ఆత్మ శాంతించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయమ్మ

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 29)**

హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధితో అకాల మరణం చెందిన ప్రతి ఒక్కరికి ఆత్మ శాంతించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి నివాళులు అర్పించవలసిన ఆవశ్యకత ఉందని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయమ్మ పేర్కొన్నారు. డిసెంబర్ 1 అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బాపట్ల పట్టణంలో స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పిఎస్ కె నర్సింగ్ కాలేజీ విద్యార్థిని కొవ్వుత్తుల జాగరణ కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య కార్యాలయం నుండి బాపట్ల పాత బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తెలిసో, తెలియకో ఆవేశంలోనూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సో మరణించిన వారి ఆత్మకు చేకూర్చాలని మనందరం మనస్సాక్షితో వారికి నివాళులర్పించడం మన ధర్మం అని పేర్కొన్నారు. మరణించిన కుటుంబాలకు మనం మనోధైర్యం కలిగించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని, వారికి ప్రభుత్వ పథకాలు చేరువయ్యే విధంగా చూడాలన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్‌తో తల్లిదండ్రులను కోల్పోయిన బాలలకు ఆశ్రయం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ రత్న మన్మోహన్, డాక్టర్ లలిత రాజేశ్వరి, డాక్టర్ బాల సుధా, డాక్టర్ మౌనిక, దిశా క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎం చైతన్య కుమార్, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ పి కిరణ్ కుమార్, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీబీ సాగర్, బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ద్విత్వా తుఫాన్ దృష్ట్యా కాల్ సెంటర్ ఏర్పాటు

## 08592-227766 నెంబర్‌ను సంప్రదించాలి

## ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

బంగాళాఖాతంలో ఏర్పడిన ద్వితహ్ తుఫాన్ వల్ల ప్రకాశం జిల్లా లో రాబోయే రోజులలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు అన్ని సచివాలయముల నోడల్ ఆఫీసర్లతో అత్యవసర సమావేశమును ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా, కమీషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఒంగోలు నగరంలో గల లోతట్టు ప్రాంత ప్రజలకు రాబోయే విపత్తు గురించి వివరించి, అవసరమైన యెడల వారిని ముందుగానే ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రములకు తరలించడానికి సిద్ధంగా ఉండాలని కమీషనర్ నోడల్ ఆఫీసర్లకు సూచించారు. అలానే ద్విత్వా తుపాను దృష్ట్యా ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఫోన్ 08592-227766 నెంబర్ తో 24,7 కాల్ సెంటర్ ను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అలానే 15 మంది సిబ్బందితో ప్రత్యేక ఎమర్జెన్సీ రెస్క్యూ టీం ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎక్కడైనా ఇబ్బంది ఉన్న యెడల నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ కి ఫోన్ చేసిన యెడల వారికీ వెంటనే అవసరమైన సహాయం అందించబడుతుంది అని తెలిపారు. అలానే తుఫాను దృష్ట్యా ఆదివారం అయినా అన్ని సచివాలయాలలో అందరు సెక్రటరీలు విధులకు తప్పనిసరిగా హాజరవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ద్వితహ్ తుఫాను దృష్ట్యా నగరపాలక సంస్థ సిబ్బంది అందరికి తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు అన్ని రకముల సేవలను రద్దు చేయటం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్‌తో పాటు అసిస్టెంట్ కమీషనర్ రాంభూపాల్‌రెడ్డి, ఎంహెచ్‌వో వైష్ణవి, ఎంఈ ఐస్సయ్య, ఏఈలు, సానిటరీ సూపెర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు , అన్ని సచివాలయాల నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 29)**

సింగరాయకొండలో నిర్మాణంలో ఉన్న ఎస్సీ సంక్షేమ వసతి గృహం, చేపల మార్కెట్ పనులను రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శనివారం పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. శనివారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మంత్రి డీఎస్ బీవీ స్వామి పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఎస్సీ సంక్షేమ వసతి గృహం, చేపల మార్కెట్ పనులను మంత్రి పరిశీలించారు. పనుల్లో నాణ్యతను పరిశీలించిన మంత్రి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని మంత్రి స్వామి తెలిపారు.

# జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు టెక్నికల్ కోర్సులు నేర్చుకోండి











## ఉద్యోగాలకు ఢోకా ఉండదు యువతకు సూచించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు


## కందుకూరు పారిశ్రామిక హబ్ గా మారబోతోంది

## పెద్దపెద్ద పరిశ్రమలు రాబోతున్నాయి

## మన ప్రాంతం నుంచి ఇక వలసలు ఉండవు

## ఏపీకి చంద్రబాబు పెద్ద ఆస్తి

## యువతరం ఆలోచనలు మారాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 29)**

రోజు రోజుకీ టెక్నాలజీ పరంగా వస్తున్న పెను మార్పులను గమనిస్తూ విద్యార్థులు అప్డేట్ కావాలని, అందుకు సంబంధించిన కోర్సులపై పట్టుసాధిస్తే భవిష్యత్తు బాగుంటుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, కందుకూరు లోని శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కళాశాలలో శనివారం జాబ్ మేళా నిర్వహించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, ఫార్మా లాంటి రంగాల వైపు యువత దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా టెక్నికల్ కోర్సులు నేర్చుకుంటే, భవిష్యత్తులో ఉద్యోగాలకు రక్షణ ఉంటుందన్నారు. నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం, అలాంటి కోర్సులలో శిక్షణ ఇప్పించేందుకు పెద్ద ఎత్తున కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని చెప్పారు. చంద్రబాబు నాయుడు ముందు చూపుతో వ్యవహరించి ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతులు ఇచ్చిన కారణంగానే, నేడు ప్రతి ఊరిలో 50 నుంచి 100 మంది వరకు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు తయారయ్యారని గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గం నుంచి ఇప్పటికి 40 వేల మందికి పైగా వలసలు వెళుతున్నారని, ఇకనుంచి ఆ వలసలు ఉండవని ఎమ్మెల్యే గారు అన్నారు. వచ్చే ఏడాది నుంచి రామాయపట్నం పోర్టు కార్యకలాపాలు మొదలవుతాయని చెప్పారు. 90 వేల కోట్లతో బీపీసీఎల్, 50వేల కోట్లతో ఇండోసోల్ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని చెప్పారు. అలాగే పోర్టుకు అనుసంధానంగా ఎన్నో పరిశ్రమలు వస్తాయన్నారు. రాబోయే రెండు మూడు ఏళ్లలో నియోజకవర్గం పారిశ్రామిక హబ్ గా మారటం ఖాయమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రం విడిపోయినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడుతూ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16,000 టీచర్ పోస్టులు, సుమారు 6000 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. గతంలో డీఎస్సీలను పరిశీలిస్తే, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయాలలో 8 సార్లు డీఎస్సీలు నిర్వహించి, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులను రిక్రూట్ చేశారని అన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాల పైన ఎక్కువగా దృష్టి సారించారని, ఆయన సారధ్యంలో విద్యావ్యవస్థ బ్రహ్మాండంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. త్వరలో కందుకూరులో తన సొంత నిధులతో మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇలాంటి జాబ్ మేళాలను యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు బాగు చేసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు గాయత్రి కాలేజీ ప్రిన్సిపాల్ సి.హెచ్ రామకృష్ణ, భరద్వాజ, గీతా శ్రీనివాసరావు, శ్రీవిద్య హై స్కూల్ కరస్పాండెంట్ రమణయ్య, వివిధ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు

### ఎవరైనా నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై చట్టపరమైన చర్యలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)**

ప్రకాశం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు ఒంగోలు టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్న చెడు నడత కలిగిన వ్యక్తులకు శనివారం సాయంత్రం డిఎస్పీ ఆఫీస్ వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీస్ అధికారులు వారి యొక్క యొక్క జీవనాధారం, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన యెడల చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదన్నారు, ఒక వ్యక్తి మీద షీట్ ఉన్నప్పుడు దాని ప్రభావం తనపై, కుటుంబపై కూడా ఉంటుందని, ఈ చెడునడత కలిగిన ఇమేజ్ నుండి బయటపడాలని, సత్ప్రవర్తన ఒక్కటే మార్గమని, అందరితో కలసిపోయి మంచిగా జీవనం సాగించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించి కౌన్సిలింగ్ నిర్వహించినారు. బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించి గొడవలు, అల్లర్లు, ఇతర నేరాల్లో పాల్గొంటే కనీసం లక్ష రూపాయల వరకు ఆస్తులు జప్తి చేయబడతాయని సూచించారు. డీఎస్పీ వెంట టౌన్ ఎస్ఐలు సాంబశివయ్య, ఫిరోజ్, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, సిబ్బంది ఉన్నారు.



# క్షణంలో తప్పిన పెను ప్రమాదం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 29)**

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయం దగ్గరలో శనివారం మధ్యాహ్నం క్షణంలో పెను ప్రమాదం తప్పింది. ఓ ఇంటి నుంచి ఎగిసి ఎగిసి పడిన పొగ మంటలు ఆ ఇంటిలో మహిళ ఉధ్యోగులు అద్దెకు ఉంటున్నట్లు తెలుస్తుంది వారు ఊరిలో లేక పొవడంతో హఠాత్తుగా ఉవ్వెత్తున ఎగసి పడిన మంటలు ఆ మంటలను చూసిన ఆ వీధిలోని ప్రజలు అగ్నిమాపక శాఖకు ఫోన్ చెయడంతో క్షణాల మీద వచ్చిన అగ్నిమాపక రెస్క్యు సిబ్బంది పరిస్తితిని అంచన వేసి ఆ ఇంటి తాళలను పగుల గొట్టి మంటలను ఆర్పడంతో పొగ మంటలు నిలిచిపోయాయి. ప్రమాదానికి కారణం వారి ఇంటిలో ఉన్న పెద్ద సైజు టీవి పేలిపోడంతో ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. టివి షార్ట్ సర్క్యూట్‌తో లోపలి కభ్ బోర్డు ఇంటి కిటికిలు అద్దాలు మొత్తం కాలిపోవాడం జరిగింది. అగ్నిమాపక రెస్క్యూటీం లోపలి గ్యాస్ సిలెండర్ తప్పించడం ఆలస్యమై ఉంటే ఓ పెను విస్పోటనం జరిగి ఉండేదని పలువురు చెబుతున్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పాడి రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఎమ్మెల్యే దామచర్ల వెల్లడి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**
పాడి రం గంపై ఆధారపడిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు వెల్లడించారు. ఒంగోలులోని కొప్పోలు వద్ద పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పశుపోషకులకు 50 శాతం సబ్సిడీపై దాణా అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. పాడిరంగంపై ఆధారపడిన రైతులకు గోకుల్ షెడ్లు ఏర్పాటు చేసి విరివిగా ఆదాయం పొందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నారు విషయాన్ని గుర్తు చేశారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మూడు కోట్ల 60 లక్షలతో గోకుల్ షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దానిని సరిచేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు, మాజీ సర్పంచ్ కాట్రగడ్డ రఘుపతిరావు, టిడిపి నగర అధ్యక్షుడు బండారు మదన్, క్లస్టర్ ఇన్చార్జి కొటారి నాగేశ్వరరావు, గ్రామ నీటి సంఘం అధ్యక్షుడు బత్తినేని కృష్ణమూర్తి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## టెంకాయచెట్లపాలెం క్షతగాత్రులను పరామర్శించిన మండల ఇంచార్జ్ పొడపాటి సుధాకర్




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 29)**
మండల పరిధిలోని కరేడు పంచాయతీ టెంకాయచెట్ల పాలెం చెందిన గ్రామస్తులు ఆటోలో పనికి వెళుతున్న తరుణంలో రాజుపాలెం వద్ద ఆటో ట్రావెల్ బస్సు మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఉలవపాడు మండల టిడిపి ఇంచార్జ్ పొడపాటి సుధాకర్ కావలి కందుకూరు హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించారు. కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాల సాయంగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

# ఆటోను ఢీకొన్న కావేరి ట్రావెల్ బస్సు

## ఒకరు మృతి, పలువురికి గాయాలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 29)**
మండల పరిధిలోని రాజుపాలెం గ్రామం సమీపంలో శనివారం ఉదయం 06.20 గంటల సమయంలో జామాయిల్ చెట్ల ఎండి ఆకులు మిషన్లో వేసి పొట్టి చేసే పనికి ఏపీ 39 టీవీ 3687 నంబర్ గల ఆటోలో టెంకాయ చెట్ల పాలెం గ్రామం నుండి కొంతమంది గ్రామస్తులు బయలుదేరినట్లు, పై సమయానికి ఎన్‌హెచ్ 16 రోడ్డు ఒంగోలు నుండి నెల్లూరు వైపు పోవు రోడ్డులో రాజుపాలెం జంక్షన్ సమీపమునకు 200 మీటర్ల దూరంలో ఆటో కి వెనుక వైపు నుండి వస్తున్న ఎన్‌ఎల్01 బి8899 నెంబర్ గల కావేరి ట్రావెల్స్ బస్సు డ్రైవర్ బస్సును అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ వచ్చి ఆటోను గుద్దగా సదరు ఆటోలో ఉన్న వాయల లక్ష్మి భర్త విజయ్ అను ఆమె సదరు ప్రమాదంలో గాయాల తీవ్రత వలన అక్కడికక్కడే చనిపోయినట్లు, మిగిలిన కొంతమందికి గాయాలు అయినట్లు, సదరు గాయాలతో ఉన్నవారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు, సదరు మృతురాలి భర్త అయిన విజయ్ పోలీస్ స్టేషన్లో ప్రమాదానికి కారణమైన కావేరి బస్సు డ్రైవర్ పై రిపోర్ట్ ఇవ్వగా సదరు రిపోర్టుపై ఉలవపాడు పోలీసు వారు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె అంకమ్మ తెలియజేశారు.




# ట్రాఫిక్‌పై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**
ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ బి ఉమామహేశ్వరరావు ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం ఒంగోలు ట్రాఫిక్ సీఐ ఎస్ జగదీష్ ఒంగోలులోని ఉమా మహేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు , రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని , మైనర్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మాడిఫైడ్ సైలెన్సర్ ( పెద్ద శబ్దాలు వచ్చే సైలెన్సర్ లను) వాడరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ ఎంవి యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని తెలియజేశారు. ట్రాఫిక్ రూల్స్, జరిమానాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరెస్పాండంట్, అధ్యాపకులు, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎస్ జగదీష్ వారి సిబ్బందితో నగరంలోని సాయి బాబా గుడి దగ్గర నుండి ముంగమూరు రోడ్డు జంక్షన్ వరకు రోడ్ క్లియరింగ్ లో భాగంగా రహదారిని ఆక్రమించి అడ్డంగా పెట్టిన తోపుడు బండ్లు, వ్యాపార సంబంధ ప్రదర్శన బోర్డులను, ఇతర ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులను నివారించారు. ఇంకొకసారి అడ్డంగా పెట్టిన యెడల చట్ట పరంగా తగిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించి కౌన్సిలింగ్ ఇచ్చారు.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి వసంత లక్ష్మి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 29)**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితి బాగాలేని రోగులకు సీఎం సహాయనిధి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారిలో జక్క సీతకి రూ.81వేలు, కజ్జాయం రమాదేవికి రూ.1,04,355లు, చందోలు యోగయ్యకి రూ.66,713లు, జక్కి వెంకటేశ్వర్లుకి రూ.62,486లు, సయ్యద్ మక్ దుమ్ షాకి రూ.50,183లు, తిరుమలశెట్టి వీరయ్యకి రూ.66,900లు, ఏల్చూరి శ్రీనివాస్‌కి రూ.40,620లు, షేక్ ఖాసీంబి కి రూ.25,166లు, కొప్పుల చెంచిరెడ్డికి రూ.88,400లు మొత్తం రూ.5,85,823ల చెక్కులను ఆమె స్వయంగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వారి బాగోగులు అడిగి తెలుసుకుని చెక్కులను అందజేసారు. ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మీకు అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీగిరి శ్రీ వెంకటేశ్వరునికి స్వర్ణ పద్మ పీఠం సమర్పణ

### దాతలను అభినందించిన ధర్మకర్తల మండలి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**
కలియుగ ప్రత్యక్ష దైవం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి భక్తులు, దాతలు శనివారం స్వర్ణ పద్మ పీఠాన్ని భక్తితో కానుకగా సమర్పించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి స్వర్ణ పద్మ పీఠాన్ని భక్తితో సమర్పించిన ఒంగోలుకు చెందిన భాస్కరుని వెంకట అనిల్ కుమార్, మొవ్వ శ్రీనివాస్, సింగరాయకొండకు చెందిన బత్తుల సుభాష్ చంద్ర, తిప్పారెడ్డి సంజీవరెడ్డి, తిరుమలరెడ్డిలను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, తదితరులు అభినందించారు. వేద పండితులు, అర్చకులు, వేద ఆశీర్వచనం అందించడంతో పాటు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.